క్లుప్తంగా

18 నుంచి శౌర్య ప్రశిక్షణ వర్గ కార్యక్రమం

ఖానాపూర్: సిద్దిపేటలోని విద్యారణ్య ఆవాస విద్యాలయంలో ఈనెల 18 నుంచి 24 వరకు శౌర్య ప్రశిక్షణవర్గ కార్యక్రమం నిర్వహించనున్నట్లు భజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ కాళవేణి ప్రణయ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. యువతలో దేశభక్తి, ధర్మనిష్ఠ పెంచడానికి, బలమైన హైందవ సమాజం నిర్మించడమే లక్ష్యంగా ఈ శౌర్య ప్రశిక్షణ వర్గం ఉంటుందన్నారు. భజరంగ్ దళ్ గ్రామ సంయోజక్, ప్రఖండతో పాటు ఆపై స్థాయి బాధ్యత ఉన్న కార్యకర్తలకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. వివరాలకు 95500 44235, 87907 64143 నెంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

5న వేలం

ముధోల్: మండలంలోని ముద్గల్ ప్రభుత్వ నర్సరీలో అక్కడున్న ఉద్యాన నర్సరీ వేలంపాట ఈనెల 5న నిర్వహించనున్నట్లు ఉద్యానవనశాఖ అధికారి హర్షవర్ధన్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగినవారు రూ.5వేలు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు. వేలం కాలపరిమితి జూన్ 10న ముగుస్తుందని పేర్కొన్నారు.

ఇంద్రానగర్ కాలనీలో పాము కలకలం

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ఇంద్రనగర్ కాలనీలో సోమవారం రాత్రి ఓ ఇంట్లో పాము కలకలం సృష్టించింది. ఇంట్లోకి పాము చొరబడిన విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు స్నేక్ క్యాచర్ వనిల్‌కు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న వనిల్ చాకచక్యంతో పామును పట్టుకున్నారు. పాము 9 అడుగుల పొడవు ఉందని, ఇది జెర్రి పుట్ పాము అన్నారు. పామును సమీపంలోని అటవీ ప్రాంతంలో వదిలేశారు.

మండల సమావేశం వాయిదా

తానూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేసినట్లు ఎంపీడీవో మోహన్‌సింగ్ తెలిపారు. మండలంలోని 11 మంది ఎంపీటీసీ సభ్యులకు గాను ఒక్కరే హాజరవడంతో వాయిదా వేశామన్నారు. మళ్లీ నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని పేర్కొన్నారు.

'సక్కును ఎంపీగా గెలిపించుకుందాం'

కడెం: కార్యకర్తలే బీఆర్‌ఎస్‌కు బలం, బలగమని.. ఆదిలాబాద్ ఎంపీగా ఆత్రం సక్కును గెలిపించుకుందామని ఆ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్య జాన్సన్ నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని కొండుకూరులో ఉన్న ఫంక్షన్‌హాల్‌లో జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో ఖానాపూర్ పెంబి, కడెం, దస్తురాబాద్, జన్నారం మండలాల కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. దీనికి మాజీ మంత్రి జోగు రామన్న హాజరై మాట్లాడారు. బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఉట్నూర్, పెంబి జెడ్పీటీసీలు చారులత రాథోడ్, జానుబాయి, జీవన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

'కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను ఎండగడుదాం'

భైంసాటౌన్: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంతోపాటు కేంద్రంలోని బీజేపీ పదేళ్ల పాలనలో వైఫల్యాలను ఎండగట్టాలని ఆదిలాబాద్ జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్‌ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని దిశానిర్దేశం చేశారు. బీఆర్‌ఎస్ హయాంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. సమన్వయ కమిటీ నాయకులు, జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, విలాస్ గాదేవార్, కిరణ్ కొమ్రేవార్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గంగాచరణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడిగా జీవన్‌రెడ్డి

కడెం: బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడిగా నల్ల జీవన్‌రెడ్డిని నియమించినట్లు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్ తెలిపారు. మంగళవారం మండలంలోని కొండుకూర్‌లో కార్యకర్తల సమావేశంలో ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

భైంసాటౌన్: శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని పట్టణ సీఐ డి.రాజారెడ్డి కోరారు. మంగళవారం పట్టణంలోని ఓవైసీనగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించారు. ఈసందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని 112 బైక్‌లు, 13 ఆటోలు, నాలుగు కార్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. సైబర్ నేరాలు పెరిగిపోయాయని, అపరిచిత ఫోన్ కాల్స్, మెసెజ్‌లకు స్పందించవద్దని కోరారు. సీసీ కెమెరాలను కాలనీల్లో ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను అరికట్టవచ్చని పేర్కొన్నారు. ఎస్సైలు షరీఫ్, ఎండీ గౌసుద్దీన్, నారాయణ్‌సింగ్, సిబ్బంది ఉన్నారు.

'పది' ఫలితాల్లో విద్యార్థుల సత్తా

- అభినందించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు


జాదవ్ హాసిక


బి.స్వరూప


వైష్ణవి


రాజేశ్వరి


సునీత


దీపిక


శ్రీవాణి

భైంసాటౌన్: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 16 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా.. 9 పాఠశాలల్లో వందశాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 1,478 మంది విద్యార్థులు ఉండగా 1,465 మంది ఉత్తీర్ణత సాధించారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఐదుగురు విద్యార్థినులు స్వరూప, వైష్ణవి, రాజేశ్వరి, సునీత, దీపిక 10 జీపీఏ సాధించారు. కస్తూర్బాలో శ్రీవాణి, గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో జాదవ్ హాసిక, తెలంగాణ మైనార్టీ గురుకులం(బాలురు)లో జాదవ్ ఆశితోష్ 10 జీపీఏ సాధించారు. పట్టణంలోని ఏపీనగర్, మాటేగాం, తిమ్మాపూర్, మహాగాం, మిర్జాపూర్, కోతుల్‌గాం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. మదీనా కాలనీ బాలుర ఉన్నత పాఠశాలలో 93.94 శాతం, కిసాన్‌గల్లి జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 95.89 శాతం, దేగాంలో 97.96శాతం, కామోల్‌లో 96.97శాతం, చుచుండ్‌లో 90.48శాతం, వానల్‌పాడ్‌లో 96.55 శాతం ఉత్తీర్ణత సాధించారు.

లక్ష్మణచాంద మండలంలో..


అభిరామ్


విష్ణువర్ధన్


హర్షిత్


గ్రీష్మ


బి.దుర్గ


బి.ఐశ్వర్య


కృష్ణవేణి

లక్ష్మణచాంద: మండలంలోని రాచాపూర్‌లోని ఎంజేపీ(మహాత్మా జ్యోతిబాపూలే) విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో అభిరామ్, విష్ణువర్ధన్, హర్షిత్ 10 జీపీఏ సాధించగా ప్రిన్సిపాల్ సంతోష్, అధ్యాపకులు అభినందించారు.

లక్ష్మణచాంద మండలంలోని పీచర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 29 మంది విద్యార్థులు.. పార్‌పెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 24 మంది, మల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 25 మంది, బాబాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 16 మంది, చామన్‌పెల్లి ప్రభుత్వ పాఠశాలలో 28 మంది, మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 75 మంది, కేజీబీవీలో 47 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందరూ(వందశాతం) ఉత్తీర్ణత సాధించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. వడ్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 58 మంది పరీక్షలు రాయగా 57 మంది ఉత్తీర్ణత సాధించారు. లక్ష్మణచాంద కేజీబీవీలో గ్రీష్మ 9.5 జీపీఏ, వర్ష 9.3 జీపీఏ సాధించింది. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన హోం తేజశ్రీ 9.5 జీపీఏ, మనోజ్ఞ 9.5 జీపీఏ సాధించింది.

కుంటాల మండలంలో..

కుంటాల: మండలంలోని లింబా(కె), ఓలా, కుంటాల జెడ్పీ ఉన్నత పాఠశాలలతోపాటు కల్లూర్ కేజీబీవీ, కుంటాల ఆదర్శ పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 86 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఆదర్శ పాఠశాలలోని దుర్గ, ఐశ్వర్య, కృష్ణవేణి 10 జీపీఏ సాధించగా.. 12 మంది 9.8 జీపీఏ సాధించారు. కల్లూర్ కేజీబీవీలో రాణి, శ్రీజ 9.5 జీపీఏ సాధించారు. వీరిని ఎంఈవో ముత్యం, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్, ఎస్‌వో సువర్ణ అభినందించారు.

మామడ మండలంలో వందశాతం


దీపికను అభినందిస్తున్న డీఈఓ రవీందర్‌రెడ్డి

మామడ: మండలంలో పొన్కల్, కొరిటికల్, మామడలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలతోపాటు, కేజీబీవీల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీ విద్యార్థిని దీపిక, కొరిటికల్ పాఠశాల విద్యార్థిని సవిత, మామడ పాఠశాల విద్యార్థులు కృష్ణ, శివకుమార్ 10 జీపీఏ సాధించి ప్రతిభ కనబర్చారు. పొన్కల్ ఉన్నత పాఠశాలలో 119 మంది, కొరిటికల్ పాఠశాలలో 43 మంది, మామడ కేజీబీవీలో 34 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. పది జీపీఏ సాధించిన విద్యార్థులను డీఈవో రవీందర్‌రెడ్డి జిల్లా కేంద్రంలో అభినందించారు. కార్యక్రమంలో ఏసీజీ పద్మ, ఎస్‌ఓ జ్యోతి ఉన్నారు.

కుభీర్ మండలంలో 97శాతం..


జె.రశ్మిని


బి.లక్ష్మి


బి.దుర్గ

కుభీర్: పదో తరగతి ఫలితాల్లో మండలంలో 97 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు విద్యాధికారులు తెలిపారు. మండలంలోని కుభీర్ జెడ్పీ ఉన్నత పాఠశాల, కస్తూరిబా, కుభీర్ ఉర్దూ, దొడర్నా ఆశ్రమ పాఠశాలతో పాటు పార్డి(బి) ఎల్‌బిఎంతోపాటు నిగ్వా పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. పల్సి పాఠశాలకు చెందిన ముగ్గురు, మాలేగాం పాఠశాలకు చెందిన ఒకరు, పార్డి(బి) పాఠశాలకు చెందిన ఒకరు అనుత్తీర్ణులయ్యారు. కుభీర్ కస్తూరిబాకు చెందిన జె.రశ్మిని 9.5జీపీఏ, బి.లక్ష్మి 9.5 జీపీఏ.. కుభీర్ పాఠశాలకు చెందిన బొప్ప దుర్గ 9.5 జీపీఏ, ఎ.సౌజన్య 9.3 జీపీఏ సాధించారు.

నర్సాపూర్(జి) మండలంలో..


బి.దీపిక


ఎం. కావేరి

నర్సాపూర్ (జి): మండల కేంద్రంలోని కేజీబీవీలో వందశాతం ఉత్తీర్ణత సాధించగా బి.దీపిక, ఎం.కావేరి 9.8 జీపీఏ సాధించారు. గొల్లమాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించగా ఆర్.వైష్ణవి 9.3 జీపీఏ సాధించింది. నర్సాపూర్ (జి) ఉర్దూ ఉన్నత పాఠశాలలో 26 మందికి గాను 18 మంది విద్యార్థులు ఉత్తీర్ణులవగా అతీఖా 8.8 జీపీఏ సాధించింది. నర్సాపూర్ (జి) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 93 శాతం ఉత్తీర్ణత సాధించగా ఎ.అక్షిత, బి.సంజన 8.8 జీపీఏ సాధించారు. వీరిని పలువురు సిబ్బంది, నాయకులు అభినందించి సన్మానించారు.

లోకేశ్వరం మండలంలో 99 శాతం


దాస అమృత వర్షిణి


టేకుల స్వప్న

లోకేశ్వరం: పదో తరగతి ఫలితాల్లో మండలంలో 99 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో చంద్రకాంత్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో 46మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించగా దాస అమృత వర్షిణి, టేకుల స్వప్నలు 9.5 జీపీఏ సాధించారు. పంచగుడిలో ఎనిమిది మంది, మన్మద్ పాఠశాలలో 27 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా శరణ్యకు 9.2 జీపీఏ, పిప్రి పాఠశాలలో 14 మంది ఉత్తీర్ణత సాధించగా షాహీనా 9.3 జీపీఏ, పుస్పూర్‌లో 12 మంది, గడ్‌చాందలో 19 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. కన్కపూర్ పాఠశాలలో 24 మంది విద్యార్థులకు గాను 23 మంది ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు.

తానూరు మండలంలో..


శిరీష


దివ్య

తానూరు: మండలంలోని తానూరు ఉర్దూ, బోరిగాం, ఎల్వి, ఆశ్రమ పాఠశాల, కస్తూరిబా, కోలూరు, భోసి, బెల్‌తరోడా, తానూరు తెలుగు, మరాఠీ జిల్లా పరిషత్ పాఠశాలల్లో విద్యార్థులు వందశాతం ఝరి(బి) పాఠశాలలో 96 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో సుభాష్ తెలిపారు. తానూరు కేజీబీవీ విద్యార్థినులు పి.శిరీష, దివ్య, బోరిగాం పాఠశాల విద్యార్థి ధనంజయ్ 10 జీపీఏ సాధించారు.

సారంగపూర్‌లో..

సారంగపూర్: మండలంలోని మొత్తం 13 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు గాను ఆరు ఉన్నత పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయని ఎంఈఓ మధుసూదన్ ఓ ప్రకటనలో తెలిపారు. జామ్ కేజీబీవీ, గురుకుల పాఠశాల, జామ్ జెడ్పీహెచ్‌ఎస్, చించోలి(బి), ఆలూరు, కంకెట పాఠశాలల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు.

ముధోల్ మండలంలో..

ముధోల్: మండల వ్యాప్తంగా 99.84 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఆష్టా పాఠశాలకు చెందిన ఎస్.మనోహర్, ఎంజేపీకి చెందిన ఎ.దివ్య, మాధవి, కె.ఐశ్వర్యతోపాటు రబీంద్ర పాఠశాలకు చెందిన 10 మంది 10 జీపీఏ సాధించారు. వీరిని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

ఖానాపూర్ మండలంలో..

ఖానాపూర్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 530 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 525 మంది(99శాతం) ఉత్తీర్ణులైనట్లు ఎంఈవో మధుసూదన్ తెలిపారు. రాజురా జెడ్పీహెచ్‌ఎస్, సుర్జాపూర్, బీర్నంది, పాతఎల్లాపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లతోపాటు పట్టణంలోని తిమ్మాపూర్ బాలికల, తిమ్మాపూర్ హన్మాన్‌వాడ, తిమ్మాపూర్ ఉన్నత పాఠశాల, ఏహెచ్‌ఎస్ బాలుర, ఏహెచ్‌ఎస్ బాలికల, ఎంజేపీ బాలుర, ఎంజేపీ బాలికల పాఠశాలల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. మస్కాపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో 126 మందికి గాను 124 మంది, జెడ్పీహెచ్‌ఎస్ సత్తనపల్లి పాఠశాలలో 16 మందికి గానూ 14మంది, మస్కాపూర్ కేజీబీవీలో 33 మందికి గానూ 32 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. పట్టణంలోని ఎంజేపీ బాలికల్లో ఐశ్వర్య, చైతన్య, గాయిత్రి, జ్యోతి, రుత్విక, సౌక్య, ఎంజేపీ బాలురలో హన్మండ్లు 10 జీపీఏ సాధించారు. పట్టణంలోని బాలికల పాఠశాలలో స్వాతితోపాటు మస్కాపూర్ జెడ్పీఎస్‌ఎస్‌లో అభిజ్ఞ, సాహితి, భరద్వాజ్, గ్రీష్మసాయి, ఎంజేపీ బాలురలో మణికంఠ 9.8 జీపీఏ సాధించారు. బాలికల ఉన్నత పాఠశాలలో స్పందన, మస్కాపూర్ కేజీబీవీలో దివ్య 9.7 జీపీఏ, ఏహెచ్‌ఎస్ బాలురలో శ్రీధర్, తరుణ్, మైనార్టీ రెసిడెన్షియల్‌లో ఫాహిద్, 9.5, బీర్నంది హైస్కూల్‌లో వందన, ఏహెచ్‌ఎస్ బాలికల సమత, మైనార్టీ స్కూల్ షహబాజన్ 9.3 జీపీఏ సాధించారు.

దిలావర్‌పూర్‌లో..


టి.స్ఫూర్తి

దిలావర్‌పూర్: మండలంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలలు, రెండు ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. దిలావర్‌పూర్, గుండంపల్లి, బన్సపల్లి ప్రభుత్వ పాఠశాలలతోపాటు దిలావర్‌పూర్ కేజీబీవీ పాఠశాలల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. దిలావర్‌పూర్ కేజీబీవీ విద్యార్థిని టి.స్ఫూర్తి 10 జీపీఏ సాధించగా డీఈవో రవీందర్‌రెడ్డి, సెక్టోరియల్ అధికారిణి కరుణ, ఎఫ్‌ఏవో పద్మ, ఎస్‌ఓ అపర్ణ విద్యార్థినిని సన్మానించారు.

పెంబిలో..


సుమతి

పెంబి: మండల కేంద్రంలోని జెడ్పీఎస్‌ఎస్‌లో 31 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 30 మంది, మందపల్లి జెడ్పీఎస్‌ఎస్‌లో 20 మంది, కేజీబీవీలో 38 మంది, కోసగుట్ట గిరిజన ఆశ్రమ పాఠశాలలో 16 మందికి గానూ అందరూ ఉత్తీర్ణత సాధించారు. పెంబి పాఠశాలకు చెందిన సుమతి 10జీపీఏ, శాలిని 9.8, శివాని 9.8, మందపల్లి పాఠశాలలో గంగోత్రి 8.8 జీపీఏ, కేజీబీవీలో శృతి, అంకిత, రక్షిత 9.8 జీపీఏ, కోసగుట్ట గిరిజన ఆశ్రమ పాఠశాలలో పరమేశ్వర్ 9.3 జీపీఏ సాధించారు.

సోన్‌లో..


అవేజ్

సోన్: మండలంలోని గురుకులం, కేజీబీవీ తోపాటు సోన్, పాక్‌పట్ల, కడ్తాల్, సిద్దులకుంట, మాదాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు మంగళవారం మండల విద్యాధికారి శంకర్ తెలిపారు. లెఫ్ట్ పోచంపాడ్ సాంఘీక సంక్షేమ బాలికల గురుకులంలో తొమ్మిది మంది, కేజీబీవీలో నలుగురు, పాక్‌పట్ల పాఠశాలలో అవేజ్ 10 జీపీఏ సాధించినట్లు పేర్కొన్నారు.

గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం


వాస్తాపూర్‌లో ప్రచారం చేస్తున్న అభ్యర్థి సుగుణ, పక్కన డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు

మామడ: ఎంపీగా గెలిపిస్తే గిరిజనుల కష్టాలు తీర్చి అభివృద్ధి చేసి చూపుతానని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ అన్నారు. మంగళవారం మండలంలోని వాస్తాపూర్, రాంపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: ఆదిలాబాద్ ఎంపీగా సుగుణక్కను ఆదరించి గెలిపించాలని టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ ఎంబడి రాజేశ్వర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్మల్ పట్టణంలోని 30వ వార్డులో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అయ్యన్నగారి పోశెట్టి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బనావత్ గోవింద్, సేవాదళ్ అధ్యక్షులు రాజేశ్వర్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యకాంత్ కాంబ్లీ, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఎంబడి రాకేశ్, మొగిలి పోతన్న, కల్లూరి రవి, స్వర్ణపేట శేఖర్, శివ పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని 11వవార్డులో ఇంటింటికీ వెళ్లి మున్సిపల్ చైర్మన్ సత్యం కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. అంతకు ముందు ఒకటో వార్డులో వైస్ చైర్మన్ కలీల్, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సీహెచ్.భవాని నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. రెండోవార్డుతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో పలువురు ప్రచారం చేశారు.

లోకేశ్వరం: కాంగ్రెస్ అభ్యర్థి సుగుణను గెలిపించాలని ఆ పార్టీ శ్రేణులు ఉపాధిహామీ కూలీలను కోరారు. బిలోలి, హవర్గా, మన్మద్, ఎడ్దూర్, పోట్‌పల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మండల కన్వీనర్ గడ్డం సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'సుగుణను గెలిపించాలి'

ఖానాపూర్: కాంగ్రెస్ అభ్యర్థి సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేశ్ అన్నారు. మంగళవారం పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 3న జిల్లాకేంద్రంలోని భగత్‌సింగ్ భవన్‌లో జరిగే జిల్లాస్థాయి సాధారణ సమావేశం విజయవంతం చేయాలని కోరారు. మల్లక్క, లింగన్న, రాజేశ్వర్, శ్రీనివాస్, సత్తన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి


మాట్లాడుతున్న అధికార ప్రతినిధి ఉమేశ్‌రావు

నిర్మల్‌చైన్‌గేట్: కార్యకర్తలు సమష్టిగా పని చేస్తూ కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి ఉమేశ్‌రావ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని.. ఆగస్టు 15లోగా రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. పేదింటి మహిళకు టికెట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని.. రైతులు, బలహీన వర్గాలు, శ్రామికుల గొంతుకగా పార్లమెంటులో గళం వినిపించాలంటే సుగుణను ఆదిలాబాద్ ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, పట్టణ అధ్యక్షులు నందేడపు చిన్ను, నిర్మల్ ఎంపీపీ రామేశ్వరరెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజేందర్, గణేశ్ చక్రవర్తి, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అదనపు కలెక్టర్ పర్యటన

దిలావర్‌పూర్: జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ హైమద్ అన్నారు. మండలంలోని సిర్గాపూర్, న్యూలోలం గ్రామాల్లో మంగళవారం అదనపు కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి పలు పనులు పరిశీలించారు. ఈసందర్భంగా తాగునీరు, పారిశుద్ధ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను పూర్తి చేయాలన్నారు. అనంతరం పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. ఎంపీడీఓ అరుణరాణి, ఎంపీఓ అజీజ్‌ఖాన్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

వెదజల్లే విధానంతో లాభాలు


సోన్‌లో మాట్లాడుతున్న అధికారులు

సోన్: వెదజల్లే పద్ధతిలో వరి పంట సాగు చేయడం వలన తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం వస్తుందని మండల వ్యవసాయాధికారి వినోద్ అన్నారు. మంగళవారం సోన్ మండల కేంద్రానికి చెందిన మురళి అనే రైతు సాగు చేసిన వరి పంటను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ విధానంలో నాటు వేసేందుకు కూలీల అవసరం లేకుండా విత్తనాలను చల్లుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈఓ అంబాజీ, రైతులు పెద్దులు, మల్లయ్య, నరేశ్, వెంకట నారాయణ, గంగాధర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో అల్ఫోర్స్ ప్రభంజనం


10 జీపీఏ సాధించిన వారితో నరేందర్‌రెడ్డి

భైంసాటౌన్: పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించగా.. 9 మంది విద్యార్థులు 10జీపీఏ సాధించారు. పాఠశాలకు చెందిన నికిత, అధర్వ, విశ్వాస్, సాయి ఐశ్వర్య, అభిషేక్, గాయత్రి, కుషినారా, నందిని, ప్రణవి 10 జీపీఏ సాధించగా.. వారిని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అభినందించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల నిరంతర కృషి, తల్లిదండ్రుల సహకారంతో ఉత్తమ ఫలితాలు సాధించామని చైర్మన్ పేర్కొన్నారు.

'బీజేపీని మరోసారి గెలిపించాలి'


మహాగాంలో మాట్లాడుతున్న అభ్యర్థి నగేశ్

భైంసారూరల్: కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి బీజేపీకే ఓటేసి గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి గోడం నగేశ్ అన్నారు. మంగళవారం మండలంలోని మహాగాం గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేఎల్పీనేత, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, ముధోల్ ఎమ్మెల్యే పవార్‌రామారావుపటేల్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజికుమార్‌రెడ్డి, భైంసా ఎంపీపీ అబ్దుల్ రజాక్, భైంసా మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, సాయినాథ్, తదితరులు ఉన్నారు.

ముధోల్: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి నగేశ్ అన్నారు. మంగళవారం ముధోల్‌లో మాట్లాడారు. ఎమ్మెల్యేలు మహేశ్వరెడ్డి, రామారావ్ పటేల్ పాల్గొన్నారు.

తానూరు: మండల కేంద్రంలో ఎమ్మెల్యే రామారావ్ పటేల్‌తో కలిసి బీజేపీ ఎంపీ అభ్యర్థి నగేశ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ మండలాధ్యక్షుడు చిన్నారెడ్డి, శివాజీ పటేల్, లక్ష్మణ్‌రెడ్డి, సోంనాథ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.